# కర్నూలు । నంద్యాల వార్త

22 ఫిబ్రవరి , 2024 గురువారం పేజీలు 4


# కోడలును చంపిన.. భర్త, మామలకు ఉరిశిక్ష..

**: సహకరించిన అత్తకు జీవిత ఖైదు**
**: కర్నూలు నగరంలో జంట హత్యల కేసులో.. సంచలన తీర్పు**

**కర్నూలు కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మహిళలపై దాడి చేయాలంటేనే భయపడే విధంగా కోర్టు ఓ మర్డర్ కేసులో సంచలన తీర్పును వెలువరించింది. ముఖ్యంగా హత్యలు జరిగిన సంవత్సరంలోపు శిక్షలు ఖరారు కావడం గమనార్హం. నాలుగవ జిల్లా అదనపు కోర్టు న్యాయమూర్తి ప్రతిభా దేవి ఇచ్చిన తీర్పుపై మహిళా సంఘాలు హర్షం వెలిబుచ్చుతున్నాయి. మహిళలపై జరిగే అక్రమాలు తగ్గాలంటే ఈ విధంగా సంవత్సరంలోపే శిక్షలు వేయడంతో పాటు కఠిన శిక్షలు వేయాలని మహిళలు కోరుతున్నారు.**



**కర్నూలు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
కర్నూలుకు చెందిన రుక్మిణి, శ్రవణ్‌కు వివాహం జరిగింది. ఈ క్రమంలో పెళ్లైన 14 రోజులకే రుక్మిణిని ఆమె తల్లి రమాదేవిని భర్త శ్రవణ్, మామ వరప్రసాద్, అత్త రమాదేవి కలిసి దారుణంగా హతమార్చారు. ఈ కేసులో భర్త శ్రవణ్, మామ వరప్రసాద్‌లకు ఉరి శిక్ష విధించింది. హత్యకు సహకరించిన అత్త రమాదేవికి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ.. కోర్టు తీర్పును వెలువరించింది.
నారపురం శ్రవణ్ కుమార్‌కు 2023 మార్చిలో తెలంగాణలోని వనపర్తికి చెందిన కొత్త రుక్మిణీతో వివాహం జరిగింది. ఆరోగ్య కారణాల దృష్ట్యా వారిద్దరికి శోభనం జరుగకపోవడంతో, వివాహం అయిన మూడురోజుల తరువాత రుక్మిణీ, ఆమె తల్లిదండ్రులు కొత్త వెంకటేష్, రమాదేవి శ్రవణ్‌తోను, అతని తల్లితండ్రులు

2లో

## పోలింగ్ స్టేషన్‌ల మార్పుల అవకాశం

**: రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం**



**కర్నూలు, ఫిబ్రవరి 21ప్రభాతవార్తః**
ఫిబ్రవరి 24వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్‌ల మార్పులకు అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం సాయంకాలం తన క్యాంపు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్టేషన్‌ల మార్పు ఒక ప్రదేశము నుండి వేరొక ప్రదేశానికి ఓటర్లకు దగ్గరగా ఉండేలా మార్పునకు అవకాశం ఉన్నదని, ఇందుకు సంబంధించి ఫిబ్రవరి 24వ తారీఖు లోపల వ్రాతపూర్వకంగా తెలియజేయవలసిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ప్రజలు పోలింగ్ స్టేషన్ చేరుకోవడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్న ప్రదేశాలలో మరియు రెండు కిలోమీటర్లు పైబడి దూరం ఉన్న పోలింగ్..

2లో

# భూమా వర్సెస్ ఫరూక్..





**భూమా దారి ఎటు..!?**

- నంద్యాల టిడిపిలో ముదురుతున్న విభేదాలు
- ఫరూక్, భూమా ఏవరిదారి వారిదే...
- వైసీపీలో ఇంకా ఖరారు కానీ టిక్కెట్

**నంద్యాల టిడిపి అసెంబ్లీ రేసులో ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డి ఎన్ఎండి ఫరూక్‌లు ఏవరి దారి వారిదే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో నంద్యాల టిడిపి ఇంచార్జీగా ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డిని కాదని గత రెండు నెలల క్రితం మాజీ మంత్రి మైనార్టీ నేత ఎన్ఎండి ఫరూక్‌ను అసెంబ్లీ ఇంచార్జీగా నియమిస్తు అదిష్టానం అదేశాలు జారీచేసింది. ఈమేరకు ఇరువురు కూడ ఏవరిదారిలో వారు వ్యవహారిస్తు టిడిపి పార్టీకే ఇరువురు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు పెట్టి టిడిపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకుందామని ప్రచారం చేసుకుంటున్నారు. కలిసికట్టుగా ప్రచారం చేసుకోకపోవడంతో క్రింది క్యాడర్ డైలమాలో పడిపోయింది.**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః**
నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల రూరల్, గోస్పాడు, పట్టణ ఓటర్లు ఉన్నారు. గోస్పాడు మండలంలో భూమా బ్రహ్మానందరెడ్డికి చెందిన ఓ వర్గం ఫరూక్ సమావేశాలకు గైర్హాజరు కావడం ఫరూక్ నిర్వహించిన జయహో బిసి సమావేశానికి భూమా బ్రహ్మానందరెడ్డి వర్గీయులు గైర్హాజరు కావడం విశేషం. భూమా బ్రహ్మనందరెడ్డిని ప్రభాతవార్త కదిలించగా అదిష్టానం నాకు టిక్కెట్ ఇస్తుందన్న భరోసా ఇచ్చారని అదిష్టానం ఇంకా ఏవరిని అధికారికంగా ప్రకటించలేదన్నారు. ఆళ్లగడ్డలో జరిగిన నారా చంద్రబాబు నాయుడు సభ పెద్ద ఎత్తున నిర్వహించిన సభకు ఇరువర్గాలు హాజరయ్యారు. భూమా బ్రహ్మానందరెడ్డి తన అనుచర వర్గంతో ప్రతిరోజు ఫోన్ల ద్వారా చర్చించుకుంటూ తనవర్గాన్ని కాపాడుకుంటున్నారు. ఎన్ఎండి ఫరూక్ ఆయన తనయుడు ఎన్ఎండి ఫిరోజ్ మాత్రం ప్రతిరోజు పట్టణంలోని చాయ్ పే కార్యక్రమం నిర్వహిస్తు ఫరూక్‌ను గెలిపించాలని సమావేశాలు, కార్యకర్తలతో మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. పట్టణంలోని పొన్నాపురం కాలనీ 1వ వార్డులో, చాంద్‌బడాలో, వన్‌టౌన్ ఏరియాలో, ఓల్డ్ సిటిలో గోస్పాడు మండలంలో కూడ ఎన్ఎండి ఫరూక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదిష్టానం చొరవ తీసుకొని ఇరువర్గాలను కలిపి గెలుపునకు కృషిచేస్తే తప్పా టిడిపి ఈ ఎన్నికల్లో బయటపడడం కష్టమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్ఎండి ఫరూక్‌ను ప్రభాతవార్త పలకరించగా భూమా బ్రహ్మానందరెడ్డి కూడ మా పార్టీలోనే ఉన్నాడు కదా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించమని ఊరురూ ప్రచారం చేస్తున్నారు కదా అని పేర్కొన్నారు. అదిష్టానం జోక్యం చేసుకొని ఇరువర్గాలను కలిపి ఎన్నికల బరిలో ఉంటే గెలుపు తథ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. వైయస్‌సీపీకి నంద్యాలకు టిక్కెట్ ఏవరికి అన్నది కూడ ఇంకా ప్రకటించకపోవడం విశేషం.

## పత్రికా స్వేచ్ఛాపై హింసాత్మక తీవ్రదాడి సహించరానిది

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా పత్రికా స్వేచ్ఛపై హింసాత్మక తీవ్ర దాడులు జరుగుతున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం నగరంలోని 46వ వార్డు బిజెపి కార్యాలయంలో ఈనాడు కార్యాలయంపై రాళ్ళదాడి ఖండిస్తు అల్లరిమూఖాల చిత్రాలను మీడియాకు చూపారు. ఈసందర్భంగా నగరూరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాల్గోస్థంభమైన మీడియా కార్యాలయాలపై దాడులు, జర్నలిస్టులపై వైసీపీ నాయకులు భౌతికదాడులు చేస్తు భయానక వాతావరణాన్ని సృష్టించడం బాధకరమన్నారు. రాష్ట్రంలో భయానక విధ్వంసకర చర్యలకు పాల్పడడం తగదన్నారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురవరం గీతా మాధురి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు యాదవ్‌లు పాల్గొన్నారు.



# ఇక్కడ వర్గ పోరు .. అక్కడ నలభై ఏళ్ల కల..!

- **కోడుమూరు అసెంబ్లీ బరిలో దింపే అభ్యర్థి ఎంపికపై తొలగని ఉత్కంఠ**
- **అధినేత చంద్రన్నకు సవాలే ..!**
- **ఈ .. సారైనా ... టీడీపీకి గ్రహణం వీడేనా..!!**









**కోడుమూరు,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ః**
నాడు .. జాతీయ కాంగ్రెస్ పార్టీకి కోడుమూరు అసెంబ్లీ స్థానం కంచుకోటగా మారిన విషయం తెలిసిందే. నేడు ఇదే స్థానం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట మారిన విషయం కూడా తెలిసిన విషయమే.., అయితే నాటి నుంచి నేటి వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ అధికార పార్టీపై గెలిచేందుకు అన్ని శస్త్ర విద్యలను వినియోగిస్తున్నా కోడుమూరు అసెంబ్లీ గడ్డపై నిలదొక్కుకోలేకు పోతుంది. ఇలా ప్రతి ఐళ్లకు ఒక సారి జరిగే ఎన్నికల్లో టీడీపీ ఓటమి చెందుతున్నడంతో గత 2014లో జరిగిన ఎన్నికల్లో జరిగిన పొత్తుల రాజకీయాలతో ఇక్కడి స్థానం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థి మాదారపు రేణుకమ్మను బరిలో దింపినా ఓటమి తప్పలేదు. ఇలాంటి పరిస్థితులతో సతమతమవుతున్న తెలుగు దేశం పార్టీకి త్వరలో జరిగే ఎన్నికలు అధినేత నారా చంద్రబాబు నాయుడుకు సవాలుగా మారాయని చెప్పవచ్చు. వరుస ఓటమి ఫలితాలను చవిచూస్తున్న ఆ పార్టీకి కోడుమూరు అసెంబ్లీ స్థానం గ్రహణం పట్టినదానిలా మారిందని కూడా చెప్పవచ్చు. ఇలాంటి తరుణంలో వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థిపై మరో సారి తెలుగుదేశం పార్టీ యుద్ధానికి సిద్ధం అవుతుందా .. లేదా రాజకీయ పొత్తులను పెట్టుకున్న ఆ పార్టీ జనసేనకు అవకాశం ఇచ్చే పరిస్థితితులు ఎమైనా ఉన్నాయా అనే వాటిపై కూడా రాజకీయ విశ్లేషకులు విశ్లేసిస్తున్నారు. ఇది గాక వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసే అభ్యర్థిని నిలబెట్టి గత నలభై ఏళ్ల కలను సాకారం చేసుకునే ప్రయత్నాలు చేస్తే ఆ పార్టీకి ముందు ఇక్కడ ఉన్న వర్గ పోరు రాజకీయాలను ఎదుర్కొవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈ వర్గ పోరు రాజకీయ పోరుతోనే ఇక్కడ ప్రతి ఎన్నికల్లో ఓటమి చెందుతూనే ఉన్నారు. వీటిపై టీడీపీ అధినేత ఎలాంటి కసరత్తు చేస్తుందనే వాటిపై మిమాంసాలు ఉన్నాయి. అందరి నేతలను కలుపుకొని, అందరినీ ఎన్నికల సమరానికి సిద్ధం చేసుకుంటే అందరూ సూచించిన మేరకు అభ్యర్థిని నిర్ణయించుకుంటే విజయం టీడీపీ వైపు ఉంటుందనే విషయంపై ఆ పార్టీలోని సినియర్ నేతలు టీడీపీ అధిష్టానంకు సూచిస్తున్నారని తెలిసింది. ఆ దిశగా పార్టీ అధిష్టానం అడుగులు వేస్తే కోడుమూరు అసెంబ్లీ స్థానంకు టీడీపీ చేసిన సర్వేల ఆధారంగా ఉన్న అభ్యర్థి పరిగణలో ఉన్న వారు ఎవరు..? వారి అభ్యర్థిత్వంపై తెరపైకీ ఎప్పుడు తెస్తారనే విషయాలయపై ఇటు టీడీపీ శ్రేణులు, అటు పార్టీ అభిమానలు సైతం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఏది ఎమైన వచ్చే ఎన్నికలకు తమకు టీడీపీ నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆశిస్తున్న ఆశావాహుల జాబితాలో కిరణ్మయి, కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా భాగ్యరత్న,బొగ్గుల దస్తగిరి,ఆకేపోగు ప్రభాకర్,లద్దగిరి జయరాముడులతో పాటు మరి కొందరు కూడా టీడీపీ టిక్కెట్‌ను ఆశించే వారిలో ఉన్నారు. వీరిలో అధిష్టాం ఏ అభ్యరికి టీక్కెట్ కల్పించే అవకాశం ఎవరికీ ఉంటుందనేది కొసమేరుపు గా ఉందనే చెప్పాలి...

## శ్రీశైల మల్లన్న క్షేత్రానా.. వైభవంగా మహాకుంభాభిషేకం..!







**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి21, ప్రభాతవార్త**
అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో వైభవంగా మహాకుంభాభిషేక మహోత్సం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16 వ ఏతదిన ప్రారంభమైన కుంభాభిషేక మహోత్సవ క్రతువులు నేటితో ముగిసాయి. ఈ మహాకుంభాభిషేక మహోత్సవంకు కంచికామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి, శ్రీశైల జగద్గురు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధ్యాశంకర బారతీ మహాసా్వమి, కాశీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున విశ్వరాధ్య శివాచార్య మహాస్వామివార్లు మహాకుంభాభిషేకంలో పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఏపి ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్, రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ, నంద్యాల ఏపి పోచాబ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే శిల్పాచక్రపాణి ఒడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ మహాకుంభాభిషేకం ప్రధానాలయంలో శివాజీగోపుర పునర్నిర్మాణం, ఆలయప్రాంగణంలోని ఉపాలయాల పునరుద్దరణ, పంచమఠాలలోని మూడు మఠాల పునరుద్దరణ మరియు ఆయా ఉపాలయాలో, మఠాలలో, శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ట సందర్భగా ఈ మహాకుంభాభిషేకం జరిపించబడింది. ఈ కుంభాభిషేక మహోత్సవం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ కార్యక్రమం జరిపించారు. ఈ కుంభాభిషేకం చేసినందువల్ల ఆలయ విమాన శిఖరాన్ని దర్శించినంతనే చతుర్విధ పురుషార్ధసిద్ధి, మానసిక ప్రశాంతత, భక్తి, అద్యాత్మిక పరిపుష్టి, ఆయురృద్ధి, కీర్తి జయం కలుగుతాయని, శారీరక, మానసిక వ్యాదులు నశిస్తాయని, సకల ఆపదలు తోలుగుతాయని, అబివృద్ధి చేకూరుతుందని చెప్పబడుతోంది.

**శ్రీగిరి మహా కుంభాభిషేకం నాభూతో నాభవిషత్:**
**మంత్రి కొట్టు:**
శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో జరిగిన ఈ మహాకుంభాభిషేకం నాభూతో నాభవిషత్ అని వ్యాఖ్యనించారు. శ్రీశైలంలో గల భ్రమరాంబా అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ బారతదేశంలోనే అత్యాద్భుత మహాకుంభాభిషేకం ఈరోజు శ్రీశైల మల్లికార్జున సా

2లో

# ప్రయాణికులను.. భయపెడుతున్న ఘాట్ రోడ్డు ప్రమాదాలు

**: నల్లమల అటవీ ప్రాంతంలో రోళ్ళపెంట ఘాట్ రోడ్డులో రెండు లారీలు డీ**
**: ఏదైన ప్రమాదం జరిగితే ప్రయాణికులకు తప్పని తిప్పలు**
**: కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై వాహనాల ప్రమాదాలు**
**: ప్రాణంతక మలుపులతోనే ఘాట్ రోడ్డు ప్రయాణం**



**ఆత్మకూరు ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**
నల్లమల ఘాట్ రోడ్డులో ప్రయాణికులను భయపెడుతున్న ప్రమాదాలు ఏ క్షణం ఏ ప్రమాదం జరుగుతుందో ఎవరికి అర్థం కానీ పరిస్థితి దాదాపుగా 14 కిలో మీటర్ల మేర ఘాట్ రోడ్డులో వాహనదారులు ప్రయాణం కొనసాగించాల్సి ఉంది. బుధవారం ఉదయం 7.30 గంటలకు గుంటూరు నుంచి కర్నూలు వెళ్తూన్న వడ్లలారీ కర్నూలు నుంచి గుంటూరుకు వెళ్తూన్న మరో లారీ రెండు ఎదురెదురుగా డీకొట్టుకున్న సంఘటన ఘాట్ రోడ్డులో చోటుచేసుకుంది. వెంటనే విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి తమ సిబ్బందితో కలిసి రోడ్డు ప్రమాదం జరిగిన చోటికి వెళ్లారు. దాదాపుగా ప్రయాణికులు కొన్ని గంటల సేపు కర్నూలు - గుంటూరు వెళ్లే వాహనాలు నల్లమల ఘాట్ రోడ్డులో భారీ ట్రాఫిక్ జామ్‌తో ఏర్పడింది. వడ్లలారీ బోల్తా పడడంతో మొత్తం వడ్లు అని రోడ్డుమీద పడ్డాయి. పోలీసుల సహకారంతో జేసిబి తీసుకోని 11.00గంటలకు ట్రాఫిక్ నియంత్రణ చేశారు. ఘాట్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ప్రయాణికులు అటూ వెపు వెళ్లాలంటే భయాందళనకు గురవుతున్నారు. లారీ బ్రేక్ పేలుర్ కావడంతో ఈ ఘటన జరిగిన్నట్లు పోలీసులు నిర్ధారించారు. పిల్లపాపాలతో పస్తులు ఉంటూ గంటల తరబడి ఘాట్ రోడ్డులోనే ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుంది. ప్రాణంతాకమైన మలుపులతో ఈ రహదారిపై ఇంకెనాళ్లు ప్రయాణం కొనసాగించాలని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించే సమయంలో వాహనాలను నెమ్మది వెళ్లాలి.. ఘాట్ రోడ్డులో అధిక లోడుతో వాహనాలు వెళ్లితే ఇలాంటి ప్రమాదాలు జరగకతప్పదంటూ ప్రయాణికులు వాపోతున్నారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించే సమయంలో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి ఉన్నప్పటికి అతి వేగతంలో వెళ్లితే ప్రమాదాలు జరగకతప్పదని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం ఈ ఘాట్ రోడ్డులో కనీసం 6 సార్లు ట్రాఫిక్ జామ్ ఏదో ఒక చోట కొనసాగుతునే ఉంటుంది. మరో వారం రోజులో దేశంలోనే శైవ క్షేత్రం అయిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి వేడుకలను పురష్కరించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తాదులు అధిక సంఖ్యలో వెళ్తాంటారు. నల్లమలో ఘాట్ రోడ్డులో వాహానాలతో మరింత రది పెరిగే అవకాశాలు అధికంగా ఉన్నప్పటికి రవాణాశాఖ అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడంలో ఆశాఖ అధికారులు విఫలమైయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి వేళ సమయంలో ఘాట్ రోడ్డులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు, రవణశాఖ అధికారుల ఆద్వర్యంలో ఘాట్ రోడ్డులో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పలువురు ప్రయాణికులు వాపోయారు.

## గంగులపాడులో.. దారుణ హత్య..!

**- భార్యను నరికి చంపిన భర్త**
**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన కోసిగి సిఐ,ఎస్ఐలు**



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో బుధవారం వివాహిత మహిళ భర్త చేతిలో దారుణ హత్యకు గురైంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన కురువ నాగేష్ గత కొంతకాలంగా తాగుడుకు బానిసై మతిస్థిమితం సరిగా లేక కుటుంబ కలహాలతో తరచుగా భార్యతో గొడవ పడేవాడని బుధవారం రాత్రి భార్యభర్తలు గొడవపడి ఇద్దరి మధ్య మాటామాట పెరిగి ఇంట్లోనే భార్య జయలక్ష్మి(34)ని అతి కిరాతకంగా మెడపై విచక్షణరహితంగా నరకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. చుట్టుపక్కల వారు చూసేలోపు భర్త నాగేష్ ఇంట్లో నుండి పరారయ్యాడు. భర్త చేతిలో దారుణహత్యకు గురైన జయలక్ష్మికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు తల్లిని కోల్పోయి బిక్కుబిక్కుమంటూ ఏడుస్తుండడం చూసి గ్రామస్తులు అయ్యోపాపం అంటూ పిల్లలను ఓదార్చారు. సమాచారం తెలుసుకున్న కోసిగి సిఐ ప్రసాద్, పెద్దకడుబూరు ఎస్ఐ మహేష్‌కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యకు గల కారణాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విలేకర్లకు తెలిపారు. ఇదిలావుండగా కూతురు హత్యకు గురైందని సమాచారం తెలుసుకున్న మృతురాలి తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో అంత్యక్రియలకు వస్తుండగా ఎమ్మిగనూరు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. కూతురి మొహం చూడకుండనే ఆటో ప్రమాదంలో గాయాలకు గురవడం పట్ల కుటుంబ సభ్యులు రోడ్డుపై రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## విలేకర్లపై దాడులు చేయడం హేయమైన చర్య

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
విలేకర్లపై దాడులు చేయడం హేయమైన చర్య అని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈనాడు పత్రిక కార్యాలయంపైన దాడులను మరియు ఆంధ్రజ్యోతి విలేకరిపైన జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజాలు జీర్ణించుకోలేక పత్రికలపై దాడులు చేయడం అధికార పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నిజాలను వెలికితీసే మరియు ప్రజల తరుపున నిలబడే పత్రిక కార్యాలయాలపైన, జర్నలిస్టులపైన దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.



## గౌరు చరిత టీడీపీ నుంచే పోటీ చేస్తారు..



**: అసత్య ప్రచారాలు నమ్మవద్దు : మాండ్ర**

**నందికొట్కూరుటౌన్, పిబ్రవరి, 21, ప్రభాతవార్త :**
పాణ్యం నియోజకవర్గం నుంచి గౌరు చరితారెడ్డి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున అసెంబ్లీ బరిలో ఉంటారని, పార్టీ మారుతున్నట్లు వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలోని తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో గౌరు వెంకటరెడ్డి, గౌరు చరితారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేని కొందరు పనిగట్టుకుని వారు పార్టీ మారుతున్నారని విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్ని అసత్య ప్రచారాలు తెరపైకి తెచ్చినా లాభం లేదని, వచ్చే ఎన్నికల్లో తెదేపా ఎంఎల్ఏగా గౌరు చరితారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా అధికార పార్టీ నాయకులు ఇటీవల పత్రికా విలేకరులు, కార్యాలయాలపై దాడులకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వాస్తవ పరిస్థితులను పత్రికలు ప్రజలకు అందజేస్తాయని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే వారిపై దాడులకు తెగబడడం మంచిది కాదన్నారు. పత్రికా విలేకరులు, కార్యాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వైసీపీ పాలనతో ప్రజలు విసుగు చెందారని, వైసీపీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రవీంద్రబాబు, నారపురెడ్డి రంగారెడ్డి, బాబుసాహేబ్, బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎంసెట్ నోటిఫికేషన్ విడుదల

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణలో కూడ ఎంసెట్ రాసేందుకు ఈ రాష్ట్ర విద్యార్థులకు కూడ అవకాశం కల్పిస్తు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటి కన్వీనర్ అదేశాలు జారీచేశారు. తెలంగాణ ఈఏపీసెట్‌ను బుధవారం విడుదల చేసింది. ఇందులో 2024 ఎంసెట్‌కు ధరఖాస్తులు అన్‌లైన్‌లో ఆహ్వానించారు. ఈనెల 26 నుంచి ఏప్రిల్ 6 వరకు ఎలాంటి అదనపు రుసుం లేకుండా ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ, కామన్ ఎంట్రెన్స్ టెస్టు పరీక్షలను ఫీజు వివరాలను పొందుపరిచారు. ఈధరఖాస్తులను అన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు పరీక్షలు మే 9, 10 తేదిల్లో ఉంటాయని అగ్రికల్చర్ ఫార్మసీ విద్యార్థులకు మే 11, 12 తేదిల్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈపరీక్ష ఫీజులకు ఇంజనీరింగ్ కోర్సుకు ఎస్సీ, ఎస్టీ మరియు వెనకబడిన విద్యార్థులకు రూ.500లు ఇతర విద్యార్థులు రూ.900లు ఫీజు చెల్లించాలన్నారు. అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సులకు ఎస్సీ, ఎస్టీ వెనకబడిన విద్యార్థులకు రూ.1000లు, ఇతర విద్యార్థులకు రూ.1800లు ఫీజు చెల్లించాలని సూచించారు. ఈపరీక్షలు కంప్యూటర్ బేస్‌డ్ టెస్టుపైనే అధారపడి ఉంటాయని ప్రభుత్వం నిబంధనల మేరకు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సిలబస్ ఫస్టియర్, సెకండియర్ పుస్తకాల నుంచి 100 శాతం సిలబస్‌తో ఈపరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్జీటి పోస్టులకు బిఇడి అభ్యర్థులను అనుమతించవద్దు

**- జీఓనం.11ను రద్దుచేసిన హైకోర్టు**
**- ఈనెల 25 వరకు డిఎస్సీ గడువు దరఖాస్తు గడువు పొడిగింపు**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టు ఇచ్చిన పరిణామాలు ఎస్జీటి పోస్టులకు డిఎడ్ విద్యార్థులకు అవకాశం కల్పించింది. ప్రభుత్వం ఎస్జీటి టీచర్ పోస్టులకు బిఈడి అభ్యర్థులను కూడ అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకమన్న పిటిషనరు న్యాయవాది జె శ్రావణ్‌కుమార్ వాదనలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్ సింగ్ టాకూర్, జస్టిస్ రఘునందనరావు ధర్మాసనం ముందు విచారణ జరగ్గా కేవలం డిఎడ్ చేసిన అభ్యర్థులకు మాత్రమే ఎస్జీటి పోస్టులకు అనుమతించాలని జిఓనం.11 రద్దు చేసింది. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఈరాష్ట్ర ప్రభుత్వ జీఓపై స్టే విధిస్తు అదేశాలు కొనసాగాయి. నియామక ప్రక్రియ కొనసాగించాలంటే సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగానే కొనసాగాలంటు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు అదేశాలు జారీచేసింది. అయితే రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ డిఎస్సీ ధరఖాస్తుల గడువును ఈనెల 25 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. డిఎస్సీ ధరఖాస్తు గడువును నేటితో ఫీజు చెల్లింపు రేపటితో ధరఖాస్తుల సమర్పణ గడువు ముగియాల్సి ఉంది. సాంకేతిక సమస్యలు ఎదురుకావడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అప్లికేషన గడువును ఈనెల 25 వరకు పొడిగిస్తున్నట్లు అదేశాలు జారీ అయ్యాయి. హైకోర్టు ఇచ్చిన అదేశాలు పాటించాలని తదుపరి విచారణ 8 వారాలకు వాయిదా వేస్తు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం పేర్కొంది.

## సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో జ్ఞాన దాసోహాలు..



**కోసిగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో అష్టమ వార్షికోత్సవం సందర్భంగా జ్ఞాన దాసోహాలు, జాతర, మహాత్ముల ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహిస్తున్నట్లు శాంతాశ్రమం సద్భక్తులు ముకుంద కృష్ణమూర్తి, జేరుబండ నరసింహులు, వెంకటరెడ్డి, తిరుమల, తిమ్మయ్యలు బుధవారం తెలిపారు..ఈ నెల 22వ తేది గురువారం నుండి 24వ తేది శనివారం వరకు మదభినవ శివపుత్ర మహాస్వాముల సంకల్పానుసారంగా పరమ పూజ్య శ్రీ మహాస్వాములు ఆధ్వర్యంలో ఆరూఢజ్యోతి శాంతాశ్రమం అలాగే శ్రీ సిద్ధారూఢ మఠంలో సకల పూజలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయన్నారు..ఇందులో భాగంగా 22వ తేదిన పరమపూజ్య సద్గురు శ్రీ సిద్ధారూఢ మహా స్వాముల వారికి రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, మహా మంగళ హారతి, అనంతరం ప్రణవ ధ్వజారోహన కార్యక్రమాలు ఉంటాయన్నారు..అలాగే 23వ తేదిన మహాత్ములచే ప్రత్యేక ప్రసంగం, మహా మంగళహారతి ఉంటుందన్నారు..చివరి రోజు 24వ తేదిన మాఘ పౌర్ణమి సందర్భంగా ఉదయం ఆధ్యాత్మిక ప్రసంగాలు, మధ్యాహ్నం సద్గురు శ్రీ సిద్ధారుఢ మహాస్వాముల విగ్రహ పల్లకి ఉత్సవం, సాయంత్రం మహా రథోత్సవం, మహా మంగళహారతి ఉంటుందన్నారు.. ఈ మహా సంకల్ప కార్యక్రమంలో కర్ణాటకలోని బీజాపురం శ్రీ షణ్ముఖారూఢ మఠం, హుబ్బలి పీఠాధిపతి శ్రీ అభినవ సిద్ధారుఢ స్వామి, ఉరవకొండ సుక్షేత్ర శ్రీ గవిమఠ సంస్థానాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, అలాగే ఉమామహేశ్వర ఆశ్రమ పీఠాధిపతి, గురదేవాశ్రమం గూళ్యపాళ్యం సద్గురు శ్రీ ప్రణవానందగిరి స్వాములు, శ్రీనివాస మంగాపురం తిరుపతి వశిష్టాశ్రమ శ్రీలలిత పీఠ వ్యవస్థాపకులు సద్గురు శ్రీ స్వరూపానందగిరి స్వాములు, కొక్కరచేడు శంకరానంద ఆశ్రమం మాతాజీ శ్రీ గురుచరణానందగిరి పాల్గొని ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రవచనాలు వల్లిస్తారని వివరించారు.. అనంతరం శనివారం ఉదయం 9 గంటలకు సద్గురు శ్రీ మదభినవ సిద్ధారూఢ మహాస్వాముల అమృత హస్తాలతో రథోత్సవం ఉంటుందని వివరించారు.. కావున భక్తులు, గ్రామ ప్రజలు ఈ పవిత్ర కార్యక్రమ పూజలలో పాల్గొని గురువుల, ఆశీర్వాదంతో పాటు కృపకు పాత్రులు కావలెనని కోరారు..ముఖ్యంగా ఈ కార్యక్రమాలకు సంబందించి గ్రామ పెద్దలు పూజరి మూర్తిగౌడు కుటుంబం, దివంగత వీరరాజు వారి కుటుంబం, పూజారి అయ్యన్నగౌడ్ కుటుంబ సభ్యులు మూడు రోజుల పాటు ఉపహారం అందిస్తారని తెలిపారు..

# తాగునీటి సమస్యపై చర్యలు - మంత్రి బుగ్గన

### జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



**కర్నూలు, ఫిబ్రవరి 21:** జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నంద్యాల జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూరు ఆర్థర్, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాగునీటి అంశంపై మంత్రి మాట్లాడుతూ వర్షాలు తక్కువగా పడినందున ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, సమస్యలు రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో, వసతి గృహాల్లో నీటి సమస్య రాకుండా వెంటనే ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభ్యులు లేవనెత్తిన తాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. మిడుతూరు, ఓర్వకల్, గూడూరు, వెల్దుర్తి, ఆలూరు, హొళగుంద, చిప్పగిరి, జూపాడుబంగ్లా లోని జడ్పిటిసి, ఎంపిపిలు తాగునీటి సమస్య ను ప్రస్తావించిన నేపథ్యంలో గ్రామాల్లో బోర్లను అద్దెకు తీసుకోవడం, ఉన్న బోర్లను ఫ్లషింగ్, డీపెనింగ్ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాటికి సాధ్యం కాకపోతే ట్రాన్స్పోర్టేషన్ అమలు చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈకి సూచించారు. పెన్షన్లకు సంబంధించి కొంతమందికి మంజూరు కాలేదని జడ్పిటిసిలు మంత్రి దృష్టికి తీసుకురాగా, కొత్త పెన్షన్లు ప్రతి ఏడాది జూన్ నెల లోపు, డిసెంబర్ నెల లోపు మంజూరు అవుతాయని, అలా డిసెంబర్ నెలలోపు దరఖాస్తు చేసుకొని, అర్హత ఉండీ రాకపోయినట్లయితే, వారి వివరాలు ఇవ్వాలని, వాటిని పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి జడ్పిటిసిలకు వివరించారు. పంటలకు ఒక తడి నీరు ఇవ్వాలని నందికొట్కూరు ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు హంద్రీ నీవా నుంచి నీటిని విడుదల చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తుగ్గలి జడ్పిటిసి కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తుగ్గలి మండలంతో పాటు కర్నూల్ అర్బన్‌ను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఈ విషయాన్ని నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి కూడా వెళ్లడం కూడా జరిగిందని తెలిపారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని నాగటురులో ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన సంఘాలకు ముఖ్యమంత్రి జమ చేసిన డబ్బును స్వాహా చేసినట్లు వార్తలు వచ్చాయన్నారు, ఎంక్వయిరీ చేయాలని, ఒకవేళ అది నిజమైతే బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నంద్యాల కలెక్టర్ ని ఆదేశించారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు -ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** నంద్యాల ప్రజలకు సేవలు అందించాలన్న సంకల్పంతో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి శిల్పాసేవా సమితి గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభించి నేటి వరకు నిరంతరంగా రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తున్నామని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, శిల్పా మహిళా బ్యాంకు ఛైర్మన్ నాగినిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం శిల్పా మహిళా బ్యాంకు ఛైర్మన్ నాగినిరెడ్డి అధ్వర్యంలో 211 మంది మహిళలకు రూ.29.87 లక్షల చెక్కులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి పంపిణి చేశారు. శిల్పా సేవాసమితి ద్వారా శిల్పా వాటర్ ప్లాంట్లు, శిల్పా సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లు, శిల్పా రైతు సహకార్, బస్‌షెల్టర్ వంటి అనేక సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈనేపథ్యంలో శిల్పా మహిళా బ్యాంకు అధ్వర్యంలో పేదింటి మహిళల ఆర్థికస్వాలంబనకు సాధికారతకు చేయూత అందిస్తు అతితక్కువ వడ్డీలతో రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సేవలు అందించేందుకు పోటీపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని గడగడలాండించిన కరోనా కష్టకాలంలో తాను నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచామన్నారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా చూడాలని రాత్రి అనక, పగలనక ప్రజలతో మమేకమయ్యామన్నారు. పట్టణంలో రూ.50 లక్షల విలువగల కూరగాయలను పండ్లను, శానిటైజర్లు, మాస్కులు, పలుచోట్ల అన్నదానాలు నిరంతరం ప్రజలతోఉన్నామన్నారు. తమపై బురదజల్లుతూ అసత్య ప్రచారాలుచేస్తున్న టిడిపి నాయకులు కరోనా కాలంలో ఎక్కడదాక్కున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజల కష్టాసుఖాల్లో పాలుపొందుతున్నామని ఏవరైనా కష్టంలో అదుకున్నవారిని ఎన్నటికి మరిచిపోరాదని తెలిపారు. ప్రజల్లో తిరుగుతూ కల్లిబొల్లి మాటలుచెబుతూ మోసగించేందుకు తెదేపా నాయకులు వస్తున్నారని అట్టివారిని నమ్మోద్దన్నారు. కష్టంలో గుర్తుకురాని వారికి ఓట్లకు మా త్రం గుర్తుకు ఎలా వస్తారో ప్రజలు గమనించాలన్నారు. మేం సహాయ సహకారాలు అందించింటే మాకు ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శిల్పా సహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమా, మేనేజర్ హరిలీలాలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే జగనన్న లక్ష్యం

### - పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సమాజంలో సగభాగమైన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం జొన్నగిరి గ్రామంలో జ్యోతి మహిళా మండలి సమైక్య ఏపిఎం రాధాకృష్ణ ఆద్వర్యంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక వైసిపి నాయకులు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతదేవి,వైస్ ఎంపిపి అద్దంకి ఎర్రనాగప్ప,సచివాలయ కన్వీనర్ గుంత రఘులు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పొదుపు సంఘాల మహిళలనుద్దేశించి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో పొదుపు సంఘాల మహిళలు,రైతులు వారు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మహిళలను,రైతులను మోసం చేశారన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం పొదుపు మహిళలకు ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. ఆర్థిక స్వయం లాభన స్వశక్తితో ఆర్థికంగా ప్రతి మహిళ ఎదగాలని సిఎం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. సిఎం అందిస్తున్న వైఎస్సార్ ఆసర పథకం 4వ విడత పొదుపు సంఘాలకు సంబంధించి మండలంలో 673 సంఘాలకు 6914మంది పొదుపు మహిళలకు రూ.3,24,607లు జమచేయడం జరుగుతుందన్నారు. దీంతో రుణాలు పొందిన మహిళలు పాడి పరిశ్రమ,కిరాణ దుకాణాలు తదితర దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. అలాగే ఎన్నికలు సమీపిస్తుండడంతో టిడిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసేందుకు మహిళలకు ఉచిత గ్యాస్‌తో పాటు మరిన్ని పథకాలు మహిళల ముందుంచి మోసం చేసేందుకు మరోసారి ప్రయత్నిస్తోందని అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదగాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నకు మరోసారి అండగా నిలవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పొదుపు సంఘాల మహిళలకు మెగా చెక్కును అందచేశారు. అలాగే సిఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్యే పొదుపు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,ఉప్పర్లపల్లి సింగిల్‌విండో ప్రెసిడెంట్ విజయమ్మ,రాంపల్లి నాగభూషణంరెడ్డి,రంగనాథ్‌రెడ్డి,స్థానిక వైసిపి నాయకులు తీరప్ప,ఫీల్డ్ అసిస్టెంట్ సుంకప్ప,ఆంజనేయులు,మనోహర్,ఎంపిడిఓ విజయలక్ష్మి,వెలుగు సిసిలు కారెన్న,ఆంజనేయులు,కరీం భాష,ఆచారి,ఆంజనేయులు,శేఖర్‌తో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రూర సింహాలు రాజ్యాన్ని పాలించలేవు.. క్రూరంగా ప్రజలను పీక్కుతింటాయ్..!

:- జనసేన భాద్యులు నాయకర్ మల్లప్ప



**ఆదోని, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సింహం,పులి సింహం సింగిల్‌గా వస్తుంది..పందులే గుంపులుగా వస్తున్నాయంటూ ఈ మద్య వైకాపా నేతలు తెగ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని సింహాలు రాజ్యాన్ని పాలించలేవు వాటి ఆహారం,ఆహార్యం కోసం క్రూరంగా ఎలా పీక్కుతింటాయో అలాగే రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 48నెలలుగా పీక్కుతింటున్నారని జనసేన భాద్యులు మల్లప్ప ఘాటుగా వ్యాఖ్యానించారు. మంగళవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వాలంటరీ పురస్కారాల కార్యక్రమంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై,పొత్తుల విషయంలో తెదేపా,జనసేనపై చేసిన విమర్శలకు బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లప్ప ప్రతివిమర్శలు సంధిస్తూ పొత్తులు..పొత్తులు..అంటున్నారే 2004లో మొదటిసారి అభ్యర్థిగా ఉన్నప్పుడు మీరు ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ వామపక్షాలతో పొత్తులు పెట్టుకోలేదా..అప్పుడే మర్చిపోయారా..అంటూ పేర్కొన్నారు. 2019కి ముందు జనసేన,టిడిపి ఒకరినొకరు తిట్టుకున్నారు ఇప్పుడు మరలా చెట్టాపట్టాలేసుకుని పొత్తులలో తిరుగుతున్నారు రాజకీయం ఎంత నీచానికి దిగజారిందో అని అంటున్నారే దేశ రాజకీయాలలో వైకాపా పార్టీలో ఉన్న నేతలకన్నా,ఇంతకన్నా ఎవరు రాజకీయంగా దిగజారలేరంటూ గతం గుర్తుచేస్తూ 2004లో తల్లి కాంగ్రెస్ పార్టీ మీకు అవకాశం ఇచ్చిందని ఆ పార్టీని వదిలేసి 10ఏళ్ల క్రితం(పిల్ల) వైసిపి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. ప్రజలను మభ్యపెట్టి గెలిచారని రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన తల్లి కాంగ్రెస్ లాంటి పార్టీని నేడు తిడుతున్నారన్నారు. ఇక మీ పార్టీని గెలిపించడానికి జగన్‌మోహన్‌రెడ్డి జైల్లో ఉన్నప్పుడు పార్టీని వెన్నంటి నడిపించి పాదయాత్ర చేసిన సొంత చెల్లిని,తల్లిని గెలిచాక మీ అధినేత గాలికి వదిలేస్తే ఆ చెల్లి నేడు తన రాజకీయ భవిష్యత్తు కోసం రాజకీయాలలోకి వస్తే నేడు వారిని కూడా వైకాపా మూకలతో తిట్టిస్తూ..బెదిరిస్తున్నారని ఇంతకన్నా ఘోరం దేశంలో ఏ రాజకీయ పార్టీలు చేయలేదన్నారు. వైకాపా వాళ్లు చెప్పే మాటలు ఎలా ఉన్నాయంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు అన్న చందంగా మీరే నీతులు చెప్పాలి ఆదోని,ఆంధ్రా ప్రజలకు అంటూ నిప్పులు చెరిగారు. పొత్తులలో రాజకీయాలలో శాశ్వత శత్రువులు,శాశ్వత మిత్రులు ఉండరనేది మీ జీవితం ఒకసారి తిరగేసి చూసుకుంటే మీకే తెలుస్తుందంటూ హితవు పలికారు. డిగ్రీలు,పిజిలు పూర్తి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించక కేవలం వాళ్లని వాలంటీర్లుగా చేసి వారి భవిష్యత్తుతో ఆడుకుంది ఈ ప్రభుత్వం అని అన్నారు. జనసేన,తెదేపా అపూర్వ పొత్తుల కలయికతో ఈ సారి ఆంధ్రాలో వైకాపా పప్పులు ఉడకవని మాలో టికెట్టు ఎవరికి వచ్చినా వైకాపా పతనమే ధ్యేయంగా ఆదోనిలో,ఆంధ్రాలో ఈసారి జనసేన,తెదేపా జెండా ఎగరేసి తీరుతామంటూ గెలుపు ధీమా వ్యక్త పరిచారు. వైకాపా నేతలకు ఒకటే తెలియజేస్తున్నా ఇకపై సింగల్ సింహాలు,పులులు క్రూరమృగాలు సమూహాలు కాదు ఆంధ్రా విషయంలో ఆదోని అభివృద్ధి అంశాలపై వైకాపా నేతలకు దమ్ముంటే సిద్ధం అంటూ సభలు పెట్టడం కాదు..?డెబిట్‌కు సిద్ధం కావాలంటూ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జనసేన మండల అధ్యక్షులు తాహెరవలి,పులిరాజు,చిరుత,రాజశేఖర్, జయరాం,జనసైనికులు పాల్గొన్నారు.

## సండే ఎమ్మెల్ఏ కావాలా? పాలన చేసే నాయకుడు కావాలా?



**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తప్రతినిధి**

అన్న పూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌ను ఎడారిగా మార్చారు నవనందుల నిలయమైన నంద్యాల్లో తాగు సాగు నీరు లేకుండా చేసి ప్రజలను రైతులను బికారులగా చేశారని అందుకే సండే ఎంఎల్ఎ కావాలా పాలించే నాయకుడు కావాలో తేలుచ్కోవాలని నంద్యాల బిజేపి అసెంబ్లీ అభ్యర్ధి అబిరుచి మధు కోరారు..రాష్ట్ర వ్యాప్తంగా అదిష్టానము అదేశాల మేరకు బుదవారము నుండి ప్రజా పోరు యాత్రకు శ్రీకారము చుట్టారు అందులో బాగంగా నంద్యాల నియోజకవర్గంలో అబిరుచి మదు నేతృత్వంలో ప్రజా పోరు యాత్ర నంద్యాల మండలోనపి కొత్తపల్లె, బిల్లలాపురము,అంబాండతాండ,అయ్యలూరు, గ్రామాలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు.ఈసందర్భముగా అయా గ్రామాల్లో మదును పూలవర్షముతో ముంచెత్తారు. అనంతరము ఇంటింటికి వెల్లి కేంద్రము ఇస్తున్న పథకాలను వివరించారు. ఈసందర్భముగా ప్రదానకూడల్లో చైతన్య రథముపై అబిరుచి మధు మాట్లాడుతూ బారతదేశలో ఎపి అన్నపూర్ణలాంటిది అలాంటి దానిని ఎడారిగా మార్చారని చెప్పారు. నవనందులకు ప్రసిద్దచెందిన నంద్యాల్లో తాగు సాగు నీరు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాజదాని లేని రాష్ట్రం కావడముతో సిగ్గుపడాలన్నారు. యువతకు ఉద్యోగాలు ,ఉద్యోగులకు జీతాలు ,అబివృద్ధి,అవినీతి లేని రాష్ట్రాన్ని చూడాలనుకుంటే బిజేపి ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. పరిశ్రమలు, రావడము లేదన్నారు. ఉన్న పరిశ్రమలు పారిపోతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఫథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు వేసి గొప్పలు చెప్పుకుంటున్నారని చెప్పారు. నంద్యాలకు సండే ఎంఎల్ఎ కావాలా పాలన చేసే నాయకుడు కావాలా, తేల్చుకోవాలన్నారు

## సుస్థిరాభివృద్ధి ప్రజాసంక్షేమం వినియోగానికి మరింత ప్రోత్సాహం




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** సుస్థిరాభివృద్ధి ప్రజాసంక్షేమం వినియోగానికి మరింత ప్రోత్సాహం అందించడం జరుగుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర పేర్కొన్నారు. కోటి ఇళ్ళకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పీఎం సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజక పథకం అమలు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థకు శ్రీకారం. సామాన్య ప్రజలపై విద్యుత్‌భారం తగ్గింపు, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే పిఎం సూర్యగర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం సుస్థిరాభివృద్ధి ప్రజాసంక్షేమంలో భాగంగా సౌరవిద్యుత్ వినియోగానికి మరింత ప్రోత్సాహం ఇచ్చే దిశగా పిఎం సూర్యగార్, ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని భారత ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. బుధవారం 46వ వార్డు రైల్వేస్టేషన్ దగ్గర ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రూ.75 వేల కోట్లతో పిఎం సూర్యగార్, ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని ప్రధాని తీసుకురావడం పేదల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుందని తెలిపారు. తమ పరిధిలో రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు కృషిచేసి పంచాయితీలకు, పట్టణ స్థానిక సంస్థలకు ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు.

## ఓటమి ఖాయమని తెలిసి మీడియాపై వైసీపీ గుండాల దాడులు



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రశ్నించే గళం వింటే వెన్నులో వణుకు పుడుతుందని అందుకే జగన్‌కు మీడియా అన్నా, ప్రశ్నించే ప్రతిపక్షాలన్నా భయాందోళనలతో వారి పార్టీ నాయకులను, కార్యకర్తలను, గుండాలతో దాడులను ప్రోత్సహిస్తున్నారని కర్నూలు టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పత్రిక కార్యాలయాలపై, జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండించారు. అమరావతిలో, పోలవరంలో, రాప్తాడులో, మద్దికెరలో కర్నూలులో జర్నలిస్టులపై పత్రిక కార్యాలయాలపై అనేక మంది బాధితులుగా మిగిలిపోయారని విమర్శించారు. జగన్‌రెడ్డి తన ఐదు సంవత్సరాల్లో కొనసాగించిన అవినీతి అక్రమాల అరాచకాలను ఇంత వరకు ఓర్పుతో భరించి ప్రజలు ఇప్పుడు తిరగబడటం మొదలుపెట్టారని అలాగే వైకాపా నాయకులు చేసినటువంటి దోపిడి అక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజెప్పడంతో ఏకంగా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలాంటి మీడియా సంస్థలపైనే దాడికి వైకాపా రౌడీ మూకలు దిగారంటే ఈరాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేనట్లా అని అసహనం వ్యక్తం చేశారు. ఓటమి అంచులకు చేరుకున్న జగన్‌రెడ్డి తనకు ప్రజల నుండి పరాభవం తప్పదని గ్రహించినందునే కార్యకర్తలను చొక్కాలు మడతపెట్టండి అంటూ రెచ్చగొట్టె ప్రసంగాలు చేశారంటే సిఎం జగన్‌రెడ్డి ఎంత దిగజారి రౌడిలా ప్రవర్తిస్తున్నారో ప్రజలు అలోచించాలన్నారు. జగన్‌రెడ్డి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమ పథకాలను మీడియా సంస్థలు బయటపెడుతుంటే జీర్ణించుకోలేని జగనన అడుగడుగునా దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు.

## రైతులకు నాణ్యమైన పురుగు మందులను విక్రయించాలి



**చాగలమర్రి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన,సరసమైన ధరలకు పురుగు మందులను విక్రయించాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.బుధవారం చాగలమర్రి పట్టణంలోని ముత్యాల పాడు బస్టాండ్ సమీపంలోని చింతల చెరువు రస్తాలో కొత్తగా ఏర్పాటుచేసిన కెఎంఆర్ పురుగు మందుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న బాగుంటేనే దేశం,రాష్ట్రం,గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు.దేశానికి వెన్నుముక అయిన రైతన్నలకు మేలు రకమైన,సరసమైన ధరలకు పురుగు మందులను అందించాలని కెఎంఆర్ దుకాణ యజమానులు రఫి,దాదావలిలకు సూచించారు.తమ ప్రభుత్వం రైతుల పక్షపతి అని అందుకోసమే రైతన్నల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,జిల్లా సేవదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి,మార్కెట్‌యార్డు డైరెక్టర్ ముల్లా జాబీర్,ఎంపిటిసి ఫయాజ్,సర్పంచ్ గోవిందయ్య,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా,విద్యాకమిటీ ఛైర్మన్ అబ్దుల్లా,మాబు,షేక్ షబ్బీర్,మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం

### - మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ ప్రజల దాహార్తిని శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, కలెక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు అమృత్ స్కీం కింద రూ.150కోట్లతో నీటిశుద్ధి కేంద్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని శుద్ధి చేసి పంపింగ్ ద్వారా నంద్యాల మున్సిపాల్టీకి ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నూతన టెక్నాలజి ఫ్లోటింగ్ పాంటింగ్ సిస్టమ్ ద్వారా తక్కువ నీటి సామర్థ్యం ఉన్నా రోజుకు 3కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసేందుకు వీలవుతుందన్నారు. అలాగే ప్రణాళికబద్ధంగా నంద్యాల మీదుగా జాతీయ రహదారుల నిర్మాణాలు, నేషనల్ లా యూనివర్శిటీ, హైకోర్టుతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**సిబెళగల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని చింతమానుపల్లె గ్రామంలో కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ నిధులు రూ.8లక్షలు నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కూడ నిధులతో ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.అలాగే గ్రామంలో జరుగుతున్న మారెమ్మ జాతరను పురస్కరించుకుని మారెమ్మ దేవతకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ జాతరను గ్రామ ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇన్‌చార్జ్ ఆదిమూలపు సురేష్,వైసీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి,సర్పంచ్ మహనంది,మండల వైసీపీ నాయకులు టీజీ వెంకటేష్,బురానుదొడ్డి రాజశేఖర్‌రెడ్డి,ఈర్లదిన్నె నాగేశ్వరరెడ్డి,పోలకల్ పులిరాజు,కంప నరసింహుడు,మండలంలోని వైసీపీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.